తెలంగాణ TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

RNI: TELTEL/2023/88710

ముచ్చట్లు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 6 శుక్రవారం 6 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


# ప్రపంచగతిని మార్చేస్తున్న సరికొత్త ఆవిష్కరణలు



- ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌తో ప్రపంచమే మారుతోంది
- కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో పెను మార్పులు
- ఏఐతో సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం
- 'గ్లోబల్ ఏఐ' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

మిగతా 2లో...


## సైకో ప్రభుత్వం వల్లే విజయవాడకు ముంపు



విజయవాడ, (సెప్టెంబర్ 5) : మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ మంత్రి దేవినేని ఉమా తీవ్ర స్థాయిలోవిరుచుకుపడ్డారు. బుడమేరు పాపం గత ప్రభుత్వానిదే అంటూ విమర్శించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... "బుడమేరు గేట్లు ఎత్తేశారా..?" అని జగన్ అంటున్నారనీసీఎంగా ఎమ్మెల్యే, ఎంపీగా పని చేసిన జగన్ ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబుకు మంచి పేరు

2లో

## ఆ జిల్లాలకు భారీ వర్ష సూచన..!



అమరావతి, (సెప్టెంబర్ 5) : ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న ఆంధ్రా ప్రజలకు మరో షాకింగ్ న్యూస్ చెప్పింది వాతావరణ శాఖ. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని ఆయా ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

మిగతా 2లో...



## గండికి.. గేట్లు ఎత్తడానికి తేడా తెలియని వ్యక్తి జగన్

అమరావతి, (సెప్టెంబర్ 5) : బుడమేరులో గండ్లు పడిన ప్రాంతాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం నిర్లక్ష్య కారణంగానే విజయవాడ ముంపుకు గురయిందని విమర్శించారు. బుడమేరులో సిల్ట్ తీసిన మట్టిని కూడా వైసీపీ నాయకులు తీసుకువెళ్లారన్నారు. రేపు మధ్యాహ్నానికి మూడు గంటలకు ఎట్టి పరిస్థితుల్లో పూడ్చివేస్తామని స్పష్టం చేశారు. గతంలో 5000 క్యూసెక్కులు ఉన్న బుడమేరు డైవర్షన్ కాల్వ కెపాసిని 15 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుదే అని చెప్పుకొచ్చారు. విజయవాడ నగరం ముంపుకు కారకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. బుడమేరు గండ్లు పూడిస్తేనే విజయవాడకూ ముంపు తగ్గుతుందన్నారు. మంత్రి లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు బుడమేరు పనులను ఎప్పటికప్పుడు డ్రోన్ ద్వారా పర్యవేక్షిస్తున్నారన్నారు. బుడమేరులో డీసిల్టింగ్‌కు తీసిన మట్టిని బుడమేరు కట్టలను పటిష్టం చేసి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. బుడమేరు మట్టితో కూడా జగన్ మోహన్ రెడ్డి అనుచరులు వ్యాపారం చేశారని మండిపడ్డారు. గండి పడటానికి గేట్లు ఎత్తడానికి కూడా జగన్‌కు తేడా తెలియటం లేదంటూ అనిత ఎద్దేవా చేశారు.

## భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది

- వరద బాధితులకు ఉడతా భక్తిగా సహాయం
- బాధితులకు సరకులు పంపిణీ
- వాహనాలకు హరీష్ రావు జెండా



సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లిందని, వరద బాధితులకు సిద్దిపేట నుంచి ఉడత భక్తిగా సహాయం చేస్తున్నామని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అని అందరూ ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయం వద్ద ఖమ్మం వరద బాధితులకు సరకులు పంపే వాహనాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడారు. సహాయం చేయడంలో కాంగ్రెస్

మిగతా 2లో...

## వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్



అమరావతి, (సెప్టెంబర్ 5) : వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో అప్పిరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో 19 అక్టోబర్ 2021న మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డాయి. పార్టీ ఆఫీసులోకి దూసుకొచ్చి.. కార్యాలయాన్ని మొత్తం ధ్వంసం చేశారు. ఆఫీసులో ఉన్న టీడీపీ నేతలు, కార్యకర్తలపైనా దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆఫీసులోని ఫర్నీచర్ మొత్తం ధ్వంసమైంది. ఈ ఘటనలో వైసీపీ నేత దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి. నందిగాం సురేష్, తలశిల రఘురామ్‌తో పాటు 14 మందిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే, అధికారాన్ని

2లో




## 'రోజక్కకి ఇంకా సిగ్గు రాలేదు'

నెల్లూరు, (సెప్టెంబర్ 5) : వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి ఆర్కే రోజాపై టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. పనికి మాలిన మాటలు మాట్లాడే రోజక్కకు ఇంకా సిగ్గు రాలేదన్నారు. తిరుమలను దోపిడి చేసిన రోజాకు ప్రోటోకాల్ దర్శనం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓడినా రోజాకు మాత్రం బుద్ధి రాలేదని చెప్పారు. పార్టీ శ్రేణులను విస్మరించి రోజక్క ఇటలీలో కూర్చుందంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. తిరుమలలో దైవదర్శనానికి వెళ్లి ఆర్కే రోజా రాజకీయాలు మాట్లాడుతుందని మండిపడ్డారు. రోజా ఇంకా మారలేదన్నారు. అనవసర విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుతామంటూ ఈ సందర్భంగా ఆర్కే రోజాకు ఆనం వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. అధికారంలో ఉన్న సమయంలో మీడియా ముందుకు వచ్చి మాట్లాడిన నాటి వైసీపీ మంత్రులు.. మాజీలుగా మారిన తర్వాత కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు.

మిగతా 2లో

## వరద బాధితులకు నిత్యవసరాల పంపిణీ



- మంత్రి నారాయణ సమీక్ష

అమరావతి, (సెప్టెంబర్ 5) : విజయవాడలో వరద ముంపునకు గురైన బాధితులకు (సెప్టెంబర్ 6) నుంచే నిత్యావసరాలను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. శుక్రవారం ఉదయం 10 గంటలకు విజయవాడలోని 179 వార్డు, మూడు గ్రామ సచివాలయం పరిధిలో వరద బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా బాధితులందిరికీ నిత్యావసరాల పంపిణీ చేసేలా ఏర్పాట్లపై గురువారం మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు.

బాధితులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సరుకులు... ఇవే

25 కేజీల బియ్యం బస్తా
కేజీ కందిపప్పు
కేజీ పంచదార
2 కేజీల ఉల్లిపాయలు
2 కేజీల బంగాళా దుంపలు
లీటరు పామాయిల్‌ను వరద బాధితులకు పంపిణీ చేయనున్నారు.
మరోవైపు వరద ముంపు ప్రాంతాల్లో సహాయ సహకారాలు కొనసాగుతూనే ఉన్నాయి.

2లో

# సంపాదకీయం

## మనుషులం కదా, ముద్రలూ మూసలూ ఎందుకు?

నేను అన్నది ఎంతటి సంఖ్యతో సమానం? లక్షలమంది, కోట్లమంది గురించి లెక్కవేస్తున్నప్పుడు కూడా, 'నేను' పక్కన వేసే విలువ ఎంత? నేను అన్నది ఉనికి. ఆ ఉనికిలో నుంచి సమస్త ప్రపంచం, జీవితం వ్యక్తమవుతుంది. కనీసం తనవరకు అయినా 'నేను'తోనే అంతా పుడుతుంది, అంతా అంతమవుతుంది. అటువంటప్పుడు, తనని తాను కేవలం ఒకటిగా లెక్కించుకుని, పెద్ద అంకె ముందు తనను తక్కువ చేసుకోవడం ఎంత కష్టం? ఇతరులను కాపాడడానికి సాహసం చేయడం సరే, అందుకు సిద్ధపడినప్పుడు తనకు తాను చెప్పుకున్న సమర్థన, అనేక ఇతర ప్రాణాల ముందు తానొక్కడే కదా? ప్రాణాలకు తెగించినందుకే కాదు, 'నేను'ను జయించిన ఈ సమర్థన వల్ల కూడా సుభాన్ మనందరి ఆరాధనలకు అర్హుడు. ఒక ఉదాత్తమైన మానవీయత తారసపడినప్పుడు, దైనందిన అల్పత్వం నుంచి ఉద్ధరింపు దొరికిన తన్మయ భావన కలుగుతుంది. ఆ క్షణాలను కూడా కలుషితం చేయడానికి కావలసినంత కల్మషం సమాజంలో యథావిధిగా ప్రవహిస్తూనే ఉంటుంది. సుభాన్ మతం గురించిన ప్రస్తావన అటువంటిదే. అతను ముస్లిమ్ కావడాన్ని ఒకరు ఎక్కువచేసినా, మరొకరు తక్కువ చేసినా, అందులో విషాదం తప్ప మరేమీ లేదు. సుభాన్ స్థానంలో ఒక శంకర్ కూడా ఉండి ఉండవచ్చు అతను కూడా మరొక సమర్థనతో ప్రాణాలకు తెగించి ఉండేవాడేమో? మంచితనం ఏ మతస్థులకూ గుత్త సొత్తు కాదు, చెడ్డ తనం కూడా అంతే. నేరగాళ్లు, ఉత్తములు ఏ గుర్తింపునకు చెందినవారయినా, ఆ గుర్తింపు సమూహమంతా నేరస్థులూ కాదు, నీతివంతులూ కాదు. సమాజంలో తమ, పర భేదాలను తీవ్రంగా విస్తరింపజేసేవారికి, పరులు మంచిపని చేసినప్పుడు అప్రియంగా ఉంటుంది. పరులకు 'మంచి' పేరు వస్తుందన్న ఉక్రోషం ఉంటుంది. సమాజంలో సహజీవన సంస్కృతి కోరుకునేవారికి మాత్రం ఇటువంటి ఉదంతాలు జరిగినప్పుడు పండగే. వారిది ఒక నిస్సహాయ స్థితి. 'పరులు'గా చిత్రితమయ్యేవారు కూడా మంచివారే అని చెప్పగలిగే ఉదాహరణలు ఇట్లా రూపొందుతూ ఉండాలి, వారికి. అందరూ, కనీసం శ్రమజీవులందరూ, లోలోపల, సారాంశంలో, పదిమంది కోసం, పదిమందితో నిలబడేవారే అని సుభాన్ సాహసం చెబుతున్నది. అంతిమంగా, మనుషులలో ఉండే ఏకసూత్రతను, ఏకరూపతను చాటిచెబుతూ, ఒక సముదాయాన్ని, జనశ్రేణిని మూకుమ్మడిగా ఇతరులుగా, పరులుగా చిత్రించే ద్వేషవైఖరిని పరాజితం చేస్తున్నది. కానీ, ఈ విలువను నిరూపించడం కోసం, మంచివారిగా, త్యాగజీవులుగా ఉండే నిర్బంధ భారాన్ని ఆ 'పరులు' మోయవలసి రావడం విచారం కలిగిస్తుంది. ఎంత మంచితనాన్ని కుమ్మరిస్తే, నిర్మించి నిర్మించి వదిలిన రాక్షసముద్రలు తొలగిపోతాయి? ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆపద్బాంధవుల్లాగా వచ్చే ధీరోదాత్తులు కొందరున్నట్టే, తామనుకున్న ధర్మాన్ని రక్షించడానికి ప్రాణాలు తీయగలిగేవారు కూడా కొందరు ఉంటారు. వారిలో గోరక్షకులమంటూ ఆయుధాలతో సంచరించేవారు కూడా కొందరుంటారు. వారికి గోవుల రక్షణ ముఖ్యం. అందుకోసం స్వచ్ఛంద సైనికుల్లాగా, ఎక్కడెక్కడ పశువుల రవాణా జరుగుతుందో, ఎవరెవరు పశుమాంసం తింటూ ఉంటారో నిఘావేసి పట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. పట్టుకునే క్రమంలో, ఆగ్రహం ప్రకటించే క్రమంలో మనుషుల ప్రాణాలను తీయడానికి కూడా వారు వెనుకాడరు. చట్టాలను కూడా ఖాతరు చేయని గాఢమైన విశ్వాసం వారిది. హర్యానాలో పోయిన సంవత్సరం పశువుల రవాణాదార్లు అన్న అనుమానంతో ఇద్దరిని వారి వాహనంతో సహా దహనం చేయడం, అనంతరం జరిగిన హింసాకాండ తెలిసిందే. పరిస్థితి ఏమీ మారలేదు. ఈ ఆగ?స్ట్ నెలాఖరులో పాత సామాన్లు అమ్మి బతికే ఒక వలస కార్మికుడిని ఈ గోరక్షకులు చంపేశారు. అతను బెంగాల్ నుంచి వచ్చాడు. బీఫ్ తిన్నాడని అతని మీద అభియోగం. ఈ సంఘటన మీద నిరసనలు వినిపించినప్పుడు, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైని దిగ్భ్రాంతికరమైన వ్యాఖ్యలు చేశారు. "ఆవులంటే వాళ్లకు అంతటి భక్తి, వాళ్లను ఎవరు ఆపగలరు?" అన్నాడాయన. ఇటువంటివి జరగకూడదు, ఇటువంటివి చేయకండి, అని కూడా అన్నారు తప్ప, చేసినవారిని చట్టం ఉపేక్షించదన్న మాట అనలేదు. ఆ ఘాతుకం సరే, దానికి మించి బాధ కలిగించే అంశం, ఆ హత్య చేసినవారిలో ఇద్దరు మైనర్లు ఉండడం. ఎటువంటి తరం తయారవు తోందన్న బాధ కలుగుతుంది. బీజేపీ దట్టిస్తున్న ఆవేశాల వల్లనే ఇటువం టివి జరుగుతున్నాయని టీఎంసీ నాయకురాలు మహువా మొయిత్రా అన్నారు కానీ, బీజేపీ నేతలందరూ సైనీ లాగా మాట్లాడలేదు. "ఇదేమి అన్యాయం? ఇందులో గోరక్షణ ఏముంది? ఇది మానవత్వానికే అవమా నం, పోలీసులు కఠినచర్య తీసుకోవాలి" అన్నారు బీజేపీ ఎంపీ ధరంబీర్ సింగ్. చూపు పూర్తిగా కలుషితం కాని రాజకీయవాదులు లేకపోలేదు. ఈ సంఘటనలో హతుడు నిరుపేద. అతని మతమేమిటో స్పష్టంగా తెలుసును. అతను బీఫ్ తిన్నాడో లేదో కానీ, తినడానికి ఆస్కారమున్న పుట్టుకే అతన్ని చంపడానికి కావలసిన ఆధారం. అతన్ని ఒక మనిషిగా, అతనిది ఒక ప్రాణంగా చూడడానికి ఆ పుట్టుకే ఒక అవరోధం.

## సైకో ప్రభుత్వం వల్లే విజయవాడకు ముంపు

వస్తుందని జగన్‌కు ఆందోళనగా ఉందన్నారు. సైకో ప్రభుత్వం వల్ల విజయవాడ నగరం ముంపు బారిన పడిందని వ్యాఖ్యలు చేశారు. వయస్సును కూడా లెక్క చేయకుండా చంద్రబాబు వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. కేంద్ర బృందాలు.. కేంద్ర మంత్రులను రప్పించి.. కేంద్ర సాయం అందేలా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రకాశం బ్యారేజీకి అతి పెద్ద వరద వచ్చిందని... బ్యారేజీ ఎగువనున్న వాగులు పొంగాయన్నారు. ప్రకాశం బ్యారేజీ ఎగువన వైకుంఠపురం వద్ద బ్యారేజీ నిర్మాణానికి గతంలో పనులు ప్రారంభించామని గుర్తుచేశారు. పులిచింతల దిగువన.. ప్రకాశం బ్యారేజీ ఎగువన 13 టీఎంసీల నీటి నిల్వ చేసేందుకు ప్రణాళికలు రచించామన్నారు. కానీ 2019 ఎన్నికల్లో సైకో ప్రభుత్వం వచ్చింది.. పనులు ఆగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పడవలు ఢీకొట్టంతో ధ్వంసమైన ప్రకాశం బ్యారేజ్ గేట్లు రిపేర్ చేయిస్తున్నామని తెలిపారు. నిపుణులు కన్నయ్య నాయుడు పర్యవేక్షణలో గేట్ల రిపేర్లు జరుగుతున్నాయన్నారు. బుడమేరు గండ్లని పూడుస్తున్నామని... గండ్ల ద్వారా వచ్చే ప్రవాహాన్ని ఆపే ప్రయత్నం చేస్తున్నామని మాజీ మంత్రి దేవినేని ఉమ వెల్లడించారు.

## వరద బాధితులకు నిత్యవసరాల పంపిణీ

బుడమేరు వరద ముంపునకు గురైన ప్రాంతాల్లోని బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికార యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తూనే ఉంది. ముంపు బాధితులకు ఎప్పటికప్పు భోజనం, మంచినీరు, మందులను సరఫరా చేస్తూ ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్నారు. ముంపు బాధితులకు సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని అధికారులకు ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేస్తూ ఉన్నారు.

## ప్రపంచగతిని మార్చేస్తున్న సరికొత్త ఆవిష్కరణలు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ అని కొనియాడారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్‌లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయి. అవి ఆశలతో పాటు భయాన్నీ తీసుకొస్తాయి. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశాం. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. రైల్ ఇంజిన్, టీవీ, కెమెరాతో ప్రారంభమైన ఆవిష్కరణలు ఇప్పుడు ఆర్టిఫీషియల్ దాకా వచ్చాయిన సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోంది.. ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఎఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తూ పెట్టబడి దారులను ఆహ్వానిస్తున్నామనం ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎఐ రంగంలో పరిజ్ఞానం ఉన్నవారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం అన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏఐ రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి చేపట్టే చర్యలను ఇందులో పేర్కొన్నారు. ఈ సదస్సుకు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐలో పూర్తిగా పట్టు సాదించబోతున్నామన్నారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏటా అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. డీప్‌ఫేక్ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఐని సరైన దారిలో ఉపయోగించుకుంటామని చెప్పారు. ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఎథికల్ ఏఐ విషయంలో జపాన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌కు సమీపంలో 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయి ఏఐ కంపెనీలు ఇక్కడ ఏర్పాటు అయ్యేలా చూస్తామని వివరించారు. రాబోయే రెండు రోజులు హెచ్‌ఐసీసీ వేదికగా ఏఐ పైనా చర్చలు, సెమినార్లు ఉ ంటాయని శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ డెవలప్‌మెంట్‌కు మంచి అవకాశాలు ఉన్నాయని శ్రీధర్ బాబు అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం చేయొద్దని ఆయన సూచించారు. హైదరాబాద్ లో 200 ఎకరాలు కేటాయించి ఏఐ సిటీని ఏర్పాటు చేస్తాము. రాబోయే మూడేళ్లల్లో గ్లోబల్ ఏఐ హబ్ గా హైదరాబాద్ అవతరిస్తుందని మంత్రి అన్నారు. ఏఐ పెట్టుబడులకు ఇండియా గమ్యస్థానంగా ఉందని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులైన 2వేల మంది ఏఐ నిపుణులు సదస్సుకు వచ్చారు.

## ప్రభుత్వ సాయంతో పాటు మా సాయం కూడా...!

- శుక్రవారం సాయంత్రానికల్లా బాధితుల అకౌంట్లలోకి రూ. 10వేలు
- ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి
- ద్విచక్రవాహనం పై తిరుగుతూ వరద సహాయక చర్యలు పరిశీలన



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : పాలేరు నియోజకవర్గంలోని వరద ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు పొంగులేటి స్వరాజ్యం – రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరుపున తమ వంతు సాయం కూడా అందించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, జలగం నగర్, పెద్దతండా, కె.బి.ఆర్ నగర్, అభయటౌన్ షిప్, దానవాయిగూడెం, రామన్నపేట తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న వరద సహాయక చర్యలను ద్విచక్రవాహనం పై కలియతిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ముంపు బాధితులకు శుక్రవారం సాయంత్రం కల్లా రూ.10వేల వారి అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఇంటికి వరద సాయం అందజేస్తామని బాధితులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కట్టు బట్టలతో సహా అనేక కుటుంబాలు నష్టపోయాయన్నారు. మహిళలకు రెండు చీరలు, పురుషులకు రెండు లుంగీలతో పాటు రెండు టీ షార్ట్ లను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 'రోజక్కకి ఇంకా సిగ్గు రాలేదు'

గురువారం నెల్లూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆనం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. తన నాయకుడు నారా లోకేశ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. ఏ విషయాన్ని అయినా.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పేపర్ చూసి చదువుతారని ఈ సందర్భంగా ఆనం గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంపై అవగాహన తెచ్చుకోవాలంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఆనం హితవు పలికారు.

## ఆ జిల్లాలకు భారీ వర్ష సూచన..!

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ అల్పపీడనానికి అనుబంధంగా సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోం దన్నారు. అల్పపీడనం ఉత్తర దిశగా పయనిస్తోందని చెప్పారు. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పారు. అక్కడక్కడ మాత్రం భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు ప్రకటిం చారు. ముఖ్యంగా మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ, ఎన్టీఆర్, కృష్ణా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం అధికారులు చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్

అడ్డుపెట్టుకుని ఇన్నాళ్లు ఈ కేసును మరుగున పడేశారు. కానీ, ఇప్పుడు ప్రభుత్వం మారడంతో.. వైసీపీ నేతల భరతం పడుతున్నారు. ఇందులో భాగంగానే తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. గురువారం ఉదయం హైదరాబాద్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగాం సురేష్‌ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేయగా.. ఇప్పుడు అప్పిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఇక సీఎం చంద్రబాబు నివాసంపై దాడి కేసులో నిందితుడుగా ఉన్న ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్‌ను అరెస్ట్ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. రాష్ట్రంలో లేకపోవడంతో.. హైదరాబాద్‌లోని ఆయన నివాసాల్లో తనిఖీ చేశారు. అక్కడా లేడని తెలిసింది. దీంతో ఇతర రాష్ట్రాల్లో జోగి రమేష్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

## భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది

ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా పాలనా కాదు రాక్షస పాలన నడుస్తుందని, ముందుగా ప్రభుత్వం మేలుకుంటే మరింత ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉండేదని హరీష్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంపిలు, ఎంఎల్ సిల నెల వేతనం వరద బాధితులకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ తరహాలో బిజెపి, మిగతా పార్టీల నాయకులు సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. తాము వరద బాధితులకు సహాయం చేయడానికి ఖమ్మం వెళ్తే తమపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడంతో పాటు కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. వరద బాధితులు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తిపోశారని, సిఎం రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని హరీష్ రావు హెచ్చరించారు. బిఆర్ఎస్ కు వస్తున్న స్పందన ను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు దాడులకు తెగపడ్డారని ధ్వజమెత్తారు. బాధితులకు అన్నం, నీళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేక పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు నీళ్లలో మునిగి పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకండి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఆహ్వానించిన ఎమ్మెల్యే దానం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖైరతాబాద్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ను స్థానిక ఎమ్మెల్యే, ఉత్సవ కమిటీ చైర్మన్ దానం నాగేందర్ ఆహ్వానించారు. గురువారం ప్రజాభవన్ లో పూజారులు, ఉత్సవ మండలి సభ్యులతో కలిసి ఆయన డిప్యూటీ సీఎంను ఆహ్వానించారు. ఉత్సవాలకు కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎమ్మెల్యే దానం డిప్యూటీ సీఎంను కోరారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# వరద బాధితుల సహాయార్థం రూ.2 లక్షల చెక్కు అందజేత

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : జయవిలాసిని రియల్ ఎస్టేట్ బాధ్యులు కుంచపు రాంబాబు రూ. 2లక్షల చెక్కును వరద బాధితుల సహాయార్థం తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా ఎక్సైజ్ ఉద్యోగులు రూ. 25వేలను అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటితో పాటు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్ తదితరులు ఉన్నారు.

# కుతుంబాక బసవ నారాయణ కుటుంబానికి ఎంపీ పరామర్శ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : ఖమ్మం అర్బన్ మండలం వీ. వెంకటాయపాలెం కు చెందిన సీనియర్ నాయకులు కుతుంబాక బసవ నారాయణ మృతి చెందగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి గురువారం నివాళులర్పించారు. మృతదేహాన్ని సందర్శించి.. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాపా ఆదినారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు పూజా సామాగ్రి పంపిణీ చేసిన నేను సైతం

## – భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

## – నేను సైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దిండి ప్రవీణ్ కుమార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** మహబూబ్ నగర్ జిల్లా అడ్డకల్ మండల కేంద్రంలోని బలీదుపల్లి దేవాలయంలో వినాయక చవితిని పురస్కరించుకుని వినాయక స్వామికి పూజా సామాగ్రిని దేవాలయంలో నేను సైతం స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు దీడ్డి ప్రవీణ్ కుమార్ బలీదుపల్లి దేవాలయానికి పంపించడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా మండపాలకు 33 రకాల పూజా సామాగ్రిని పంపిణీ చేస్తున్నామని నేను సైతం ఆధ్వర్యంలో వినాయక మండపాలకు తన సొంత డబ్బులతో ప్రతి యేటా పూజ సామాగ్రిని పంపిణీ చేస్తున్నానని తెలియజేశారు.. వినాయకుని ప్రతిష్టించిన రోజు నుండి నిమజ్జనం చేసే వరకు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని తెలిపారు, ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్, కోట్ల ప్రతాప్ రెడ్డి, మంగరాయి వెంకటేష్,శ్రీధర్,దేవరాజు,యాదయ్య సాగర్,మాజీ ఎంపీటీసీ గణేష్,ప్రవీణ్,మహేష్ సాగర్,నాగరాజు,అంజి గ్రామ యువకులు పాల్గొన్నారు,

## సయ్యద్ మదర్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# వరద ముప్పుకు గురైన రాకాసి తండా వరద బాధితులకు చేయూత




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : మున్నేరు వరద ప్రభావం తో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న అన్నార్తులను ఆదుకునేందుకు మానవతావాదులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీజ పిలుపునిచ్చారు. గురువారం మున్నేరు వరద ఉధృతికి ఇండ్లు మునిగి, నిత్యావసర వస్తువులు, బట్టలు, ఆస్తులు కోల్పోయి కట్టు బట్టలతో అనాధలుగా మిగిలిపోయిన తిరుమలాయపాలెం మండలం రాకాసితండా వాసులకు సయ్యద్ మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ లు అండగా నిలిచాయి. గురువారం రాకాసి తండ వాసులకు జాయింట్ కలెక్టర్, తహసిల్దార్ చేతుల మీదుగా దుప్పట్లు, లుంగీలు, నైటీలు, టవల్సు లతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన మదర్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ వారి ప్రతినిధులను ఆమె ప్రశంసించారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వం మీదనే ఆధారపడకుండా స్వచ్ఛంద సంస్థలు చారిటబుల్ ట్రస్టులు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. ఇబ్బందుల్లో ఉన్న తమను ఆదుకున్న ట్రస్ట్ సభ్యులకు తండావాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ అఫ్జల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెం మండలం ఎంపీడీవో మహమ్మద్ సిలార్, సాహెబ్ మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మండల నాయకులు పోట్ల కిరణ్, గుగ్గిళ్ళ అంబేద్కర్, తాడికొండ కిరణ్, జడల నగేష్, సయ్యద్ సైదా, ఇమామ్, షేక్ సైఫుద్దీన్, ఉపేందర్, జడల రమేష్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్, తిమ్మిడి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : స్థానిక వి.డి.వోస్ లోగల సర్వజ్ఞ పాఠశాల నందు ఉపాధ్యాయదినోత్సవంను జరుపుకున్నారు. గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వర, గురు సాక్షాత్ పర బ్రహ: తస్మైశ్రీ గురవేనమ: అంటు గురువులను స్మరించడమే కాకుండా టీచర్స్పై ఉన్న భక్తి ప్రస్ఫుటమైయ్యేల పెద్దఎత్తున వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డైరక్టర్ ఆర్. వి. నాగేంద్రకుమార్ మరియు నీలిమ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి వారిని స్మరించుకుంటు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచిన ఆచార్యులు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఆయన తెలుగు వారు కావడం మనందరికీ గర్వకారణం. ఆయన పుట్టిన రోజైన సెప్టెంబర్ 5న ఏటా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆయన నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారు. ఎదుటి వారికి బోధించటం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని మనసా వాచా నమ్మి, ఆచరించిన వ్యక్తి సర్వేపల్లి. కష్టమైన అంశాన్ని కూడా విద్యార్థులకు అతి సులభంగా బోధించేవారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీ. దూరంలోని తిరుత్తణిలో జన్మించారు. రాధాకృష్ణన్ బాల్యం నుంచే అసాధారణమైన తెలివితేటలు కనబరిచేవారు. ఆయన తెలివితేటలకు ఉపాధ్యాయులు ముగ్ధులయ్యేవారు. ప్రధాని నెహ్రూ కోరిక మేరకు డాక్టర్ రాధాకృష్ణన్ 1952-62 వరకు భారత ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. భారత్కు తొలి ఉప రాష్ట్రపతి అయిన డా? సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజైన సెప్టెంబర్5నేఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని తెలియజేశారు. ఈ రోజున ఉన్నత స్థాయిలో ఉన్న చాలా మంది విద్యార్థుల వెనుక వారి ముందుండి నడిపించిన టీచర్లు తప్పక ఉంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్, మరియు ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధ ను సన్మానించిన అంగన్వాడి టీచర్లు



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండల పరిధిలోని పామిరెడ్డి పల్లి అంగన్వాడి కేంద్రంలో గురువారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సుప్రవేజర్ సుధా ను పెద్దమందడి మండలం అంగన్వాడి టీచర్లు ఘనంగా పూలు, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ.. మొట్టమొదటిగా చిన్నారులు అంగన్వాడి కేంద్రాల్లోనే అభ్యాసిస్తారని పిల్లల భవిష్యత్తు అంగన్వాడి టీచర్లు టీచర్ బాధ్యత ఉందని అన్నారు మొదటి మెట్టు అంగన్వాడి కేంద్రం నుండే చిన్నారులకు అభ్యాసం ప్రారంభం అవుతుందని అన్నారు. చిన్నారుల భవిష్యత్తు అంగన్వాడి టీచర్లు తీర్చేదిద్దాలని అన్నారు టీచర్లు సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నారాయణమ్మ. వెంకటేశ్వర్ మ్మ. వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన వేముల భారతీయ ప్రతాప్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : అశ్వరావుపేట పట్టణంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు పట్టణ మాజీ ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్ లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వేముల ప్రతాప్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో లెక్కల మాస్టారుగా పనిచేస్తున్న బండారు మణికంఠ తన చిన్ననాటి స్నేహితుడని తనతో పాటు కలిసి చదువుకున్న మిత్రుడు ఇటీవల కాలంలో నూతనముగా గవర్నమెంట్ టీచర్ ఉద్యోగాన్ని సంపాదించి ఇదే ఊరికి ఉపాధ్యాయుడిగా రావడం చాలా సంతోషకరమని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన మిత్రుడు మణికంఠ ఒకపక్క కుటుంబ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ ఒక ప్రైవేటు లెక్చరర్ గా కూడా పనిచేస్తూ మరోపక్క కుటుంబ పోషణ కోసం చిన్న దుకాణాన్ని సైతం నడిపిస్తూ కష్టపడి చదివి తన ఎంచుకున్న లక్ష్యాన్ని చేదించడం ఆశ్చర్యం కలిగించిందని వారు అన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని మన పిల్లల భవిష్యత్తును వారి భుజస్కంధాలపై వేసుకుని తీర్చిదిద్దే దిశగా ఉపాధ్యాయ వృత్తి సహకరిస్తుందని వారు ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి శుభాకాంక్షలు తెలియజేశారు



# స్నేహితుడి కుటుంబానికి చేయూత

## -మానవత్వం చాటిన బాల్యమిత్రులు

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన కానపురం గోపి అనారోగ్యంతో బుధవారం ఆకస్మిక మృతి చెందడం జరిగింది. తనతో పాటు కలిసి పదవ తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు గోపి ఆకస్మికంగా మృతి చెందడంతో స్నేహితులు చలించిపోయారు. 2003-2004 బ్యాచ్ మేట్స్( పదవ తరగతి) స్నేహితుని కుటుంబానికి మేమున్నామంటూ భరోసా కల్పించి స్నేహితులందరూ కలిసి గోపి కుటుంబానికి అండగా నిలిచారు. చిన్ననాటి స్నేహితుడి చనిపోవడంతో స్నేహితులందరూ కలిసి మానవత్వ దృక్పథంతో గోపి కుటుంబానికి 50000/- యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. స్నేహమంటే కేవలం స్కూళ్లు, కాలేజీలు దాటి వరకే కాదు మనం ఈ లోకాన్ని విడిచి వెళ్లిన తర్వాత కూడా తోడు ఉంటుందని చాటి చెప్పారు. ఈ సృష్టిలో ప్రతి బంధాన్ని ఆ దేవుడే నిర్ణయిస్తాడు. అయితే ఒక స్నేహితులను మాత్రం మనవే ఎంచుకుంటా. కేవలం సంతోషంలోనే కాదు, కష్టాల్లోనూ తోడుండే వాడే స్నేహితుడు. ఏ బంధం లోనైనా స్వార్థం ఉండొచ్చు కానీ స్నేహంలో మాత్రం ఇలాంటి స్వార్థాలు ఉండవని చెబుతుంటారు దానిని స్నేహితులు నిరూపించారు. స్నేహమంటే ఇదేరా అని నిరూపించారు. అన్ని విధాల గోపి కుటుంబానికి అండగా ఉంటామని చిన్ననాటి స్నేహితులు హామీ ఇచ్చారు. గోపి చిన్న కూతురు పేరు మీద 50000/-వేల రూపాయలు డిపాజిట్ చేస్తామని తెలిపారు. గోపి మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని స్నేహితులు కల్పించారు. ఈ కార్యక్రమంలో నక్కల సుజాత, ఇర్కిచెట్టి సుజాత, ఎం.వేణు యాదవ్, కన్నె నరసింహ, ఏ.తిరుపతయ్య, విష్ణు, ఏ. నాగేశ్వర్, ఏ.రాఘవ, జి.హరినాథ్, పి. ఆంజనేయులు, సత్యనారాయణ, రామకృష్ణ, సి. నాగరాజు, డి. ధర్మేందర్, సి.శ్రీనివాసు, డి.రాఘవేంద్ర, కార్తీక్ గౌడు, జి.మన్నెంకొండ, నరేష్, కిషోర్, మహేష్, బాలకృష్ణ, కురుమూర్తి, పి.నాగార్జున,ఇస్మాయిల్, రాకేష్, తెలుగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# శ్రీశైలంలో ఘనంగా ప్రారంభం కానున్న గణపతి నవరాత్రులు

## సెప్టెంబరు 7 నుండి గణపతి నవరాత్రులు

శ్రీశైలం,తెలంగాణ ముచ్చట్లు : లోక కల్యాణం కోసం వినాయకచవితి పురస్కరించుకుని 07.09.2024 నుండి 16.09.2024 వరకు గణపతి నవరాత్రోత్సవములు నిర్వహించబడనున్నాయి. ఈ ఉత్సవాల సమయంలో ఆలయప్రాంగణంలోని రత్నగర్భగణపతిస్వామి వారికి మరియు శ్రీశైలం సమీపంలోని సాక్షిగణపతిస్వామివారికి మరియు యాగశాలలో వేంచేబు చేయించనున్న గణపతిస్వామివారి పంచలోహమూర్తికి ప్రతీ నిత్యం వ్రతకల్పవిశేషార్చనలు నిర్వహించబడతాయి. అదేవిధంగా శ్రీ సాక్షిగణపతి ఆలయం వద్ద మృత్తికా గణపతిని (మట్టితో చేసిన వినాయకుని విగ్రహాన్ని) కూడా నెలకొల్పి ఉత్సవ సమయంలో ప్రతీరోజు వ్రతకల్పపూర్వకంగా పూజాదికాలను నిర్వహించడం జరుగుతుంది. కాగా 7 తేదీ వినాయకచవితిరోజున ఉదయం గం.8.10ల నుండి ఈ గణపతి నవరాత్రోత్సవాలు ప్రారంభించబడుతాయి.

**ముఖ్య కార్యక్రమాలు**

సమయము ఉదయం 8.10 గంటల నుంచి యాగశాలప్రవేశం, శివసంకల్పం, గణపతిపూజ, ఋత్విగ్వరుణము, కంకణధారణ, స్వస్తిపుణ్యాహవచనము, అఖండస్థాపన, మండపారాధన, గణపతి కలశస్థాపన, జపానుష్ఠానములు, శ్రీవరసిద్ధి వినాయకవ్రత పూజ

**07.09.2024 వినాయక చవితి**

08.09.2024 సాయంత్రం 5.30 గంటల నుండి సాయంకాల అర్చనలు, జపానుష్ఠానములు, పారాయణలు, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠాపన, ఉపాంగహవనములు, గణపతిహోమం ఉదయం 8.00గంటలకు ప్రాతఃకాలార్చనలు, మండపారాధనలు, కలశర్చనలు,జపానుష్ఠానములు, పారాయణలు నుండి 15.00.2024 వరకు ఉదయం 9.00గంటలకు గణపతి హోమము, నిత్యహవనములు సాయకాంలం గం6.00లకు సాయంకాల విశేషార్చనలు, మండపారాధనలు, జపానుష్ఠానాలు, పారాయణలు, గణపతి హోమము ఉదయం గం. 8,00లకు ప్రాతఃకాలార్చనలు, మండపారాధనలు, ఉపాంగహవనములు, గణపతి హోమం, జయాది హోమం 16.09.2024 ఉదయం గం. 9.30ల నుంచి పూర్ణాహుతి, కలశోద్వాసన, అవబృథం, మహాదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ ఆర్జిత పరోక్షసేవగా గణపతిపూజ భక్తుల సౌకర్యార్థమై శ్రీ మృత్తికా గణపతి స్వామివారికి నిర్వహించు పూజాదికాలను పరోక్షసేవగా కూడా నిర్వహించడం జరుగుతోంది. కాగా వినాయకచవితినాటి ఈ పరోక్షసేవకు రూ.1,116-00 లను రుసుముగా నిర్ణయించడం జరిగింది. భక్తులు సేవారుసుమును www.srisalladevasthanam.org ద్వారా సేవా రుసుము చెల్లించి పరోక్షంగా గణపతి పూజను జరిపించుకునే అవకాశం కల్పించబడింది. ఇప్పటికే ఈపరోక్షసేవ నమోదుకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తలే కాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైల టి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము.

**7న ఉచిత సామూహిక సేవ**

ధర్మప్రచారంలో భాగంగా దేవస్థానం 7వ తేదీన వినాయకచవితిని పురస్కరించుకుని ఉచిత సామూహిక సేవలలో భాగంగా గణపతిపూజను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా తెల్లరేషన్ కార్డు కలిగిన సామాన్య భక్తులు ఉచితంగా ఈ పూజాదికాలను జరిపించుకోవచ్చు. కాగా ఈ సామూహికసేవలో పాల్గొనదలచిన భక్తులు www.srisailadevasthanam.org ద్వారా ముందస్తుగా పేర్లను నమోదు చేసుకోవలసివుంటుంది. ఇప్పటికే ఈ ఉచిత సామూహిక సేవకు ఆన్లైన్ ద్వారా భక్తులు తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది. నమోదు చేయించుకున్న భక్తులు ఈ నెల 7వ తేదీన ఉదయం గం.9.30లకు చంద్రవతి కల్యాణమండపంలో హాజరు కావాల్సి ఉంటుంది. ఉదయం గం. 10.30లకు పూజాదికాలు ప్రారంభించడుతాయి.

**సేవాకర్తలకు సదుపాయాలు**

సేవాకర్తలకు 2లడ్డు ప్రసాదాలు, కుంకుమ, విభూతి, కైలాసకంకణాలు, శ్రీశైలప్రభ, అందజేయబడుతాయి. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించబడుతుంది. దర్శనానంతరం దేవస్థానం అన్నప్రసాదవితరణ భవనములో భోజన ప్రసాదాలు అందజేయబడుతాయి.




# రామ సహాయం అనసూయమ్మ జయంతి సందర్భంగా అన్నదానం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : రామసహాయం అనసూయమ్మ జయ%శీ%తి సందర్భంగా నగర%శీ%లోని అన్నం సేవా ఫౌండేషన్ అనాధ శారణాలయ%శీ%లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురా%శీ% రెడ్డి అన్నదానం చేశారు. 227 మంది మతి స్థిమితం లేని, అనాధ, దివ్యా%శీ%గ, వృద్ధులకు భోజనాలు అందించారు. ఈ స%శీ%దర్భంగా ఎంపీకి అనాధ శరణాలయం నిర్వాహకులు అన్నం శ్రీనివాస రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యకమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, స్వామి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సాటి ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

## -జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరదలు వచ్చి సర్వం కోల్పోయి నిరాశరులైన జలగం నగర్ వరద బాధితులకు జమాఅతె ఇస్లామి హింద్ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో వరద ముంపు బాధిత కుటుంబాలకు ఇండ్ల దగ్గరికి వెళ్లి చాపలు ,బ్లాంకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాదిఖ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకు గురైనప్పుడు సాటి ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వమే సాయం చేయాలని చూస్తూ ఊరుకోకుండా ముందుకు వచ్చి సహాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యాక్రమమలో ఇంద్ర నగర్ ఉపాధ్యక్షులు యసుఫ్ షరీఫ్ ఇస్లాం పెట్ కార్యకర్తలు జాఫర్, ఫైజాన్, మహిళా కార్యకర్తలు ఫర్జానా, షమీమ్, అర్శియ, అఫిఫా తదితరులు పాల్గొన్నారు

# బాపులపాడు మండలంలోని లోతట్టు ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించాము

## - బాపులపాడు తహశీల్దార్ నాగభూషణం



హనుమాన్ జంక్షన్, తెలంగాణ ముచ్చట్లు : బాపులపాడు మండలం లోని లోతట్టు ప్రాంత ప్రజలు పునరాస కేంద్రాలకు రావాలని బాపులపాడు మండల తాసిల్దార్ నాగభూషణం తెలిపారు. ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు విజయవాడ వరద ముంపుకు గురైందని బుడమేరు కాలువ పొంగటంతో బాపులపాడు మండలంలోని లోతట్టు ప్రాంతాలైన ఆరుగొలను, ఓగిరాల, రంగయ్య అప్పారావుపేట, రామన్నగూడెం, కానమోలు కాబట్టి కానుమోలు, ఆరుగొలను జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి ఆదర్శం- రామయ్య





కందుకూరు, తెలంగాణ ముచ్చట్లు : ఒక ఉపాధ్యాయుని జన్మదినాన్ని దేశమంతా పండుగలా నిర్వహించుకోవడం అనిర్వచనీయమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. గురువారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో అధ్యాపకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటువంటి ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకోవాలని అభిలాషించారు. దీపం తన వెలుగు ద్వారా అందరినీ ఆకర్షించి చీకటిని పారద్రోలి సమాజానికి వెలుగునిచ్చినట్లు ఉపాధ్యాయుల జ్ఞాన వెలుగులను విద్యార్థులకు పంచాలని ఆయన కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్, ఆర్ అండ్ డి,డిన్ డాక్టర్ లక్ష్మణ్ రావు నాక్ ఇన్ చార్జ్ డాక్టర్ కే. సుబ్బారెడ్డి, హెచ్.ఓ.డి లు డాక్టర్ సూరియా షిహాబ్, ఏం.ఏం.రాయుడు, డాక్టర్ జి.పున్నారావు, డాక్టర్ శర్మ, డాక్టర్ సురేష్, డాక్టర్ మీరా షరీఫ్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సై ఆదిలక్ష్మి కి ఆత్మీయ సన్మానం నిర్వహించిన టీడిపి నాయకులు

దుత్తలూరు, తెలంగాణ ముచ్చట్లు : దుత్తలూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఆదిలక్ష్మి నీ మండల టీడిపి కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం గౌరవ పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుత్తలూరు యూనిట్ ఇంచార్జి కాకర్ల మధుసూదన్ రెడ్డి,కొత్తపేట ఎంపీటీసీ దయానందం, దుత్తలూరు గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపరెడ్డి,దుత్తలూరు మండల ఐటీడీపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు రెడ్డి,కొండారెడ్డి, సుబ్బరామిరెడ్డి,అంజి రెడ్డి, కొత్తపేట ఐటీడీపి వెంగళరావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# గ్రానైట్ ట్రేడర్స్ & మార్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ %డ% మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కరుణగిరి సమీపంలో గల రాజీవ్ గృహ నిర్మాణ అపార్ట్మెంట్స్ నందు వరదలతో ఇబ్బందులు ఎదురు పడుతున్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అసోసియేషన్ యొక్క గౌరవ సలహాదారులు బండి కృష్ణారావు, వెంపటి ఉపేందర్, నరేందర్, అధ్యక్షులు కిషన్ సెక్రెటరీ షేక్ జానీ, ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం, కృష్ణ, మిగతా సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# పారిశుద్ధ్య పనుల్లో వేగం పెంచాలి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : పారిశుద్ధ్య పనుల్లో వేగం పెంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ ముంపు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య, సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె తిరుమలాయపాలెం మండలం రాకాశితండా, కూసుమంచి మండలం పాలేరు, ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి లలో పర్యటించి తనిఖీలు చేశారు. పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేయాలని, వ్యాధులు దరిచేరకుండా బ్లీచింగ్, దోమల నియంత్రణ కు ఆయిల్ బాల్స్ చర్యలు తీసుకోవాలని అన్నారు. వైద్య శిబిరాల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, ప్రజలకు ఆరోగ్య పరిరక్షణకై అవగాహన కల్పించాలని అన్నారు.

# కౌలు రైతులు కళ్లల్లో తుఫాను సుడిగుండాలు

ముదినేపల్లి :భారీ తుఫాను వలన వర్షాల వలన మొవ్వ మండలంలో దెబ్బతిన్న వరి పొలాలను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి నష్టపరిహారాల అంచనా వేసి రైతులని, కౌలు రైతులను ఆదుకోవాలని నష్టపోయిన వరి రైతులకు ఎకరానికి పదివేల నుండి 20 వేల వరకు సహాయం ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని రైతులని అదుకొవాలని,ఏ.పీ. కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేస్తున్నామని, మండలంలో దెబ్బతిన్న వరి పొలాలను కోసూరు, పెదముత్తేవి,, పాలింకపాడు,, తదితర గ్రామాల్లో రైతులతో మాట్లాడి పంట నష్టపరిహారాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో మురుగు డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన చెత్త, తూటు కాడలను ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ వ్యవసాయ కార్మికులతో పని చేయించి తొలగించాలని కోరారు మొత్తం మొవ్వ మండలంలో మురుగు డ్రైన్లు పొంగిపొర్లుతున్నాయి పొంగి పొర్లి పైరులు మునిగి చెరువులు, నదులని తలపిస్తున్నాయని, మరి కొద్ది రోజులు పాటు నీటిలో వరి నిల్వ ఉన్నట్లయితే దెబ్బతినే ప్రమాదం ఉంది రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయి దేశానికి వెన్నెముక్క ఐన కౌలు రైతులు,రైతులు, ఎన్నో కష్టాలను అనుభవిస్తూ,జీవనోపాధి పై అధార పడి అప్పులు చేసి వ్యవసాయం చేస్తూ అలుపులేని శ్రమచేస్తూ ఆశతో ముందుకు సాగుతున్న,కౌలు రైతులని,రైతులని, ప్రభుత్వం వెను వెంటనే రైతాంగానికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## ఉపాధ్యాయులు సమాజానికి

# దారి చూపే మార్గదర్శకులు

### -టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:** ఉపాధ్యాయుల యొక్క అమూల్యమైన సేవలను గౌరవిస్తూ, టీచర్స్ డే వేడుకలు నగరంలోని పాఠశాలలు, కళాశాలలు మరియు విద్యా సంస్థలలో ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న టీచర్స్ డే జరుపుకోవడం మనకు ప్రత్యేకంగా ఉంటుంది. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు పూలతోడుగా, కృతజ్ఞతలతో కూడిన పలకరింపులు అందజేశారు. ప్రతీ టీచర్ విద్యార్థుల జీవితాన్ని రూపుదిద్దే శిల్పి అనే భావనతో పలువురు విద్యార్థులు ఈ రోజును మరింత ఘనంగా



ప్రశాంత్ నగర్ లో ట్యూషన్ టీచర్ అరుణను సన్మానిస్తున్న విద్యార్థులు



మాంట్ ఫోర్ట్ స్కూల్ లో టీచర్ లుధియాకి బహుమతి ఇస్తున్న స్టూడెంట్

జరుపుకున్నారు. "ఉపాధ్యాయులే మన జీవితానికి బాటలు వేసే వ్యక్తులు," అని ఓ విద్యార్థి చెప్పాడు. "వారు బోధించే పాఠాలు కేవలం పుస్తకాల వరకే కాకుండా, జీవితం ఎలా జీవించాలో కూడా నేర్పుతాయి."అని అన్నారు. పలు విద్యాసంస్థలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు తమ గాత్రం, నాట్య ప్రదర్శనలతో ఉపాధ్యాయులను గౌరవిస్తూ, వారిపై వారి ప్రేమను వ్యక్తం చేశారు. "గురువులు లేకుండా విద్యార్థులు విజయాన్ని పొందలేరు," అని సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ఒక విద్యార్థి వ్యాఖ్యానించాడు."ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసే దీపస్తంభాలు," అని ఓ పాఠశాల ప్రిన్సిపాల్ అభిప్రాయపడ్డారు. "వారి కృషి లేకుండా సమాజానికి ఉన్నత విద్యావంతులను అందించడం అసాధ్యం.""ఉపాధ్యాయులు విద్యకు వన్నె తెచ్చేవారు. వారు మార్గనిర్దేశకులు మాత్రమే కాదు, మార్గం చూపే వ్యక్తులు" అని "వారు చూపిన మార్గంలోనే సమాజం ఎదుగుతుంది, అభివృద్ధి చెందుతుంది."

విద్యార్థులు తమ టీచర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారిచ్చిన మార్గదర్శకత్వంతో ఉన్నత శిఖరాలను అధిరోహించడమే తమ లక్ష్యం అని ప్రకటించారు."గురువులు విద్యార్థుల విజయానికి వెన్నుదన్నుగా నిలిచే శక్తులు," అని పలువురు కొనియాడారు.

# దేశాభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలి : జెడ్ పి ఛైర్మన్

### - ప్రతి మనిషి జీవితంలో తల్లిదండ్రుల తరువాత అంతటి ప్రత్యేక స్థానం గురువుదే : జేసి
### - గురువులు విద్యార్థులకు విద్యతో పాటు సత్ప్రవర్తన నేర్పాలి : జి డి నెల్లూరు శాసన సభ్యులు
### - డా. సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవల ద్వారా ఉపాధ్యాయ వృత్తికి గౌరవం : నగర మేయర్

**చిత్తూరు, తెలంగాణ ముచ్చట్లు :** దేశాభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలని జెడ్ పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం చిత్తూరు లోని జెడ్ పి సమావేశ మందిరం లో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి ఛైర్మన్,జే సి జి.విద్యాధరి, జిడి నెల్లూరు శాసన సభ్యులు వి.ఎం.థామస్, నగర మేయర్ అముద తదితరులు పాల్గొన్నారు. జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. గురువులు లేని సమాజం అర్థం లేనిది అన్నారు. ఒక వ్యక్తి ఐఏఎస్, ఐపిఎస్, రాజకీయ నాయకులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడే మహనీయులు ఉపాధ్యాయులు అన్నారు. ఉపాధ్యాయులు వారి వృత్తి ద్వారా జ్ఞానాన్ని పంచి దేశంతో పాటు రాష్ట్ర, గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దిశా నిర్దేశం చేస్తున్నారన్నారు. దేశాభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలని కోరారు. జేసి మాట్లాడుతూ ప్రతి మనిషి తన తల్లి, తండ్రి తరువాత అంతటి ప్రత్యేక స్థానం గురువుకు ఇస్తారన్నారు. అంతటి ఉన్నతమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులను గౌరవించుకునే అవకాశం రావడం చాలా అదృష్టమన్నారు. ఒక ఉపాధ్యాయునిగా ఇప్పటి వరకు చాలా మంది జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్ది ఉంటారని, తమ సేవలను కొనసాగించి మరింత మంది జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. గంగాధర నెల్లూరు శాసన సభ్యులు మాట్లాడుతూ గురువులు తమ విద్యార్థులను చెడు అలవాట్లకు దూరం చేసి విద్యతో పాటు సత్ప్రవర్తనను నేర్పాలని, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేలా ప్రేరణ కలిగించాలన్నారు. నేటి విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రంగాలలో ఎదిగి రాష్ట్ర, దేశాభివృద్ధికి తోడ్పడేలా మంచి నడవడికలు అలవాటు చేయాలన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణ ఎక్కడో మారుమూల గ్రామంలో జన్మించి ఒక గురువుగా ఉన్నతమైన సేవలను అందించారన్నారు. ఉపాధ్యాయునిగా అందించిన సేవలకు గుర్తుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా గురుపూజోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్య ను అందించి భవిష్యత్తులో మంచి ఐ ఏ ఎస్, ఐ పి ఎస్, ఇంజినీర్లు, డాక్టర్లు, రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవల ద్వారా ఉపాధ్యాయ వృత్తికి గౌరవం,భక్తి లభించిందన్నారు. ఒక కుమ్మరి శ్రమించి మట్టి ముద్దకి ఒక ప్రయోజనకరమైన ఆకృతి కల్పించిన విధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాన్ని అర్థవంతంగా, ప్రయోజకంగా తీర్చిదిద్దాడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అవార్డు గ్రహీతలను ఛైర్మన్ జేసీ జీడి నెల్లూరు శాసనసభ్యులు నగర మేయర్ లు సన్మానించి సత్కరించారు. ఈ సమావేశం లో జిల్లా విద్యా శాఖ అధికారి దేవరాజు, సమగ్ర శిక్ష ఏ పి సి వెంకట రమణా రెడ్డి, డిఎం%డ%హెచ్ఓ డా.ప్రభావతి దేవి, చిత్తూరు డి వై ఈ ఓ చంద్రశేఖర్, విద్యా శాఖ అధికారులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే.. ఆకాష్ లక్ష్యం..!

### - అక్టోబర్ 19 నుంచి 27 వరకు అంతే-2024 స్కాలర్షిప్ పరీక్ష
### - ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వాహకులు

**నెల్లూరు,తెలంగాణ ముచ్చట్లు :** విద్యార్థుల భవిష్యత్తే ఆకాష్ బైజూస్ లక్ష్యమని ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని కిమ్స్



హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఆకాష్ బైజూస్ క్యాంపస్లో అంతే-2024 స్కాలర్షిప్ పరీక్ష నిర్వహణపై పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఈఎస్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ కెఎస్ఆర్ఎస్ సుబ్రహ్మణ్యం, ఏరియా ఆపరేషన్స్ హెడ్ వి. అర్జున్, నెల్లూరు బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేద విద్యార్థులకు నీట్, జేఈఈ కోచింగ్ అందించడంలో భాగంగా విద్యార్థులకు తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వ వాంచే ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ (అంతే) - 2024 జాతీయ స్కాలర్షిప్ పరీక్షలను అక్టోబర్ 19 నుంచి 27వ తేది వరకు నిర్వహించనున్నామని తెలిపారు. తమ ప్రతిష్టాత్మక స్కాలర్షిప్ పరీక్ష అంతే ప్రారంభించి 15 అద్భుతమైన సంవత్సరాలను పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. టెస్ట్ ప్రిపరేటరీ సేవలలో అగ్రగామిగా ఉన్న తమ సంస్థ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్-2024 యొక్క తాజా ఎడిషను నెల్లూరులో ప్రారంభించడం సంతో షంగా ఉందని పేర్కొన్నారు. నీట్, జేఈఈ మెయిన్స్లో సత్తా చాటాలని అనుకుంటూ ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురై గమ్యాలను చేరుకోలేని విద్యార్థులను ప్రోత్స హించడమే తమ ధ్యేయమన్నారు. వీరిని ప్రోత్సహించేందుకు అంతే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 7 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించే ఈ పరీక్షకు హాజరై అత్యున్నత ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు గణనీయమైన నగదు ప్రోత్సాహకాలను అందించడంతో పాటు నూరు శాతం స్కాలర్షిప్లను పొందే అవకాశాన్ని అంతే కల్పిస్తుందన్నారు. ఈ ఏడాది ఉత్తమ ప్రతిభ కనపరిచిన 5 మంది వి ద్యార్థుల కోసం యూఎస్ఏలోని ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్కు 5 రోజుల పాటు అన్ని ఖర్చులతో కూడిన పర్యటనను అందిస్తుందని తెలిపారు. విద్యార్థుల ఆకాంక్షలు, సామర్థ్యాల మధ్య అంతరాన్ని తగ్గించడంలో అంతే కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అంతే-2024తో భవిష్యత్తులో వైద్యులు, ఇంజనీర్లను పెంపొందించడానికి, శాస్త్ర సాంకేతిక, ఇంజనీరింగ్, గణిత రంగంలో భారతదేశం గర్వించేలా మార్గదర్శకత్వం వహించే తదుపరి ఏపీజే అబ్దుల్ కలాం, హెచ్ఐ ఖోరానా, ఎంఎస్ స్వామినాథన్, జేసీ బోస్ కోసం శో ధించడానికి జాతీయ ప్రతిభ శోధనను ప్రారంభిస్తున్నా మన్నారు. ఇక పరీక్షకు సంబంధించి అంతే-2024 అక్టోబర్ 19 నుంచి 27వ తేదీ మధ్య ఆన్లైన్, ఆఫ్లైన్ విభాగాల్లో జరుగుతుందన్నారు. ఆఫ్లైన్ పరీక్షలు అక్టోబర్ 20 నుంచి 27 తేదుల్లో దేశవ్యాప్తంగా ఉన్న ఆకాష్ ఇన్స్టిట్యూట్లోని 315 పైబడి కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు. ఆన్లైన్ పరీక్షలు అక్టోబర్ 19 నుంచి 20 నిర్వహిస్తామని, ఒక గంట పాటు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షకు సంబంధించి ఫారంను సమర్పించేందుకు చివరి తేదీ ఆన్లైన్ పరీక్ష ప్రారంభానికి మూడు రోజుల ముందు, ఆఫ్లైన్ పరీక్షకు 7 రోజుల ముందు ఉంటుందన్నారు. ఆఫ్లైన్, ఆన్లైన్ పరీక్షలకు రుసుము రూ.200 నిర్ణయించినట్లు తెలిపారు. తమ ఈ అంతే-2024 స్కాలర్షిప్పు ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం అంతే-2024 పరీక్షకు సంబంధించి బ్రోచర్ను ఆవిష్కరించి కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# అలుపెరగని శ్రామికుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్

### - విజయవాడ ఏడవ డివిజన్లో రాత్రి పగలు తేడా లేకుండా విస్తృతంగా పర్యటన.
### - జరిగిన నష్టాన్ని పరిశీలిస్తూ సహాయక చర్యలు పర్యవేక్షిస్తూ, ఆహారం అందజేస్తున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**దుత్తలూరు, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విజయవాడలోని ఏడవ డివిజన్లో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారితో కలిసి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహాయక చర్యలు ను పర్యవేక్షిస్తూ ముంపు బాధితులకు ఆహారం అందజేస్తూ,జరిగిన నష్టాన్ని పరిశీలిస్తూ విస్తృతంగా పర్యటిస్తున్నారు.గురువారం ముఖ్యంగా అల్లూరి పరమాత్మ వీధి బందుల దొడ్డి సెంటర్ చంద్ర నాగేశ్వరరావు నగర్ తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ ధైర్యంగా ఉండండి అంటూ భరోసానిస్తూ రాత్రి పగలు తేడా లేకుండా బాధితులను ఓదార్చుతూ జరిగిన నష్టాన్ని పరిశీలిస్తున్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి విపత్తులను ఎన్నో ఎదుర్కొన్నారని,ఆపదలో ఆదుకోవడం ఆయనకు ఆయనే సాటి అని తెలిపారు. మానవతా దుర్పదంతో ఎంతోమంది విరాళాలు ప్రకటిస్తున్నారని,మిగిలిన వారు కూడా మీకు తోచిన విధంగా విరాళాలు అందించి ఆదుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఉదయగిరి నియోజకవర్గం టీడీపీ ప్రధాన కార్యాలయ ప్రతినిధులు మాలపాటి చైతన్య,శ్రీ కనకదుర్గాదేవి మాజీ ఈవో, ప్రస్తుత సెక్రటరీ సూర్యకుమారి ఐ ఎ ఎస్,ఏడవ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ పడమటి సతీష్ బెల్లంకొండ రమణ, సాయి సాత్విక్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనివాస్, మన్నెం మధు రెడ్డి ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ దోమకొండ రవికుమార్ మాజీ కార్పొరేటర్ దోమకొండ రత్నాకర్ టి ఎన్ ఎస్ ఎఫ్ జనరల్ సెక్రెటరీ రేపాకుల శ్రీనివాస్ మహిళ ప్రెసిడెంట్ కోటా శివలక్ష్మి స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించి పలు సూచనలు చేసిన కలెక్టర్ ఎస్ పి







కాణిపాకం,తెలంగాణ ముచ్చట్లు : కాణిపాక బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పూర్తి పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కాణిపాక బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి జిల్లా అధికారుల సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎస్పీ మణికంఠ చందోలు తో కలసి కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించారు. సీసీ కెమెరాల ద్వారా 24ఐ 7 పర్యవేక్షణ ఉండడం ద్వారా భక్తుల రద్దీ, క్యూ లైన్ లో వచ్చే సమస్యలు ,పార్కింగ్ వాహనాల రాకపోకలు తదితర అంశాలన్నింటిపై సులువుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని కమాండ్ కంట్రోల్ రూమ్ లో విడతల వారీగా విధులకు సిబ్బందిని కేటాయించాలని బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి కేటాయించిన అన్ని శాఖలకు సంబంధించిన వారితో సమన్వయం చేసుకునే సిబ్బంది అందుబాటులో ఉండాలని చర్యలు తీసుకోవాలని ఈవో గురు ప్రసాద్ మరియు ఆర్డీఓ చిన్నయ్య ను ఆదేశించారు. పార్కింగ్ స్థలం, క్యూలైన్ల నిర్వహణ, విఐపి దర్శనాలకు వెళ్ళే మార్గం, తదితర అంశాలను పరిశీలించిన ఎస్పీ అనంతరం ఎస్పీ మణికంఠ చందోలు పోలీస్ అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం పరిసరాలు మాడవీధుల్లో భక్తుల రద్దీ నేపథ్యంలో బారికైడింగ్ వ్యవస్థ పక్కాగా క్యూలైన్ల నిర్వహణకు, వివిఐపీల దర్శనాలు తదితరాంశాలపై దేవస్థానం వారు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా బ్రహ్మోత్సవాల నిర్వహణకు తీసుకోవలసిన చర్యలపై ఈఓ మరియు పోలీసు అధికారులకు సూచనలు జారీ చేశారు.

# వార్షిక రుణ ప్రణాళిక కింద 12,828 కోట్లు

## - పంట రుణాలకు సంబంధించి 5,366 కోట్ల రుణాల లక్ష్యం - రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్

నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలో జిల్లాలో 2024 25 వార్షిక రుణాల ప్రణాళిక కింద వివిధ బ్యాంకుల ద్వారా 12,828 కోట్లు రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన బ్యాంకర్ల సమన్వయ సమావేశం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ పి నరసింహారావు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగప్రవీణ్, డిసిసి బ్యాంక్ సీఈవో విజయ్ కుమార్, ఎల్ డి ఎం రవీంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళిక కింద 12,828 కోట్లు కేటాయించామని ఇందుకు సంబంధించి బ్యాంకులవారీగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని బ్యాంకర్లను సూచించారు. ప్రధానంగా వ్యవసాయ రంగానికి 5,366 కోట్లు, టర్మ్ లోన్లకు 2,503 కోట్లు, చిన్న, మధ్యతర పరిశ్రమలకు 1400 కోట్లు, గృహ నిర్మాణాలకు 567 కోట్లు, ప్రాధాన్యత రంగాలకు 394 కోట్లు ఇతర ప్రాధాన్యతర రంగాలకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించేందుకు బ్యాంకర్లు సహకరించాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. అలాగే టిడ్కో కింద లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించామని మరింత చేయూతనిచ్చి రుణాల మంజూరుకు సహకరించాలని బ్యాంకర్లను సూచించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద నిర్దేశించిన రుణాలను మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు రుణాల కింద 130 కోట్లు మంజూరు చేశారని దాదాపు 30 వేల మంది కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలన్నారు. ఆర్వో ఎఫ్ఆర్ కింద సాగు చేసుకుంటున్న రైతులకు కూడా రుణాలు మంజూరు చేయాలన్నారు. లబ్ధిదారులను బ్యాంకుల చుట్టూ తిప్పుకొని వారి సహనాన్ని పరీక్షించకుండా అవసరమైన రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. మన జిల్లాలో అధిక వనరులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో నంద్యాల జిల్లా 20వ స్థానంలో ఉందని ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని ప్రతి ఏడాది 15% వృద్ధిరేటుతో ముందుకు వెళ్లాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ జిల్లా స్థాయిలోని వనరులను ప్రమోట్ చేస్తూ నిరుపేదల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో జనాభాకు తగ్గట్టు బ్యాంకులు, ఏటీఎంలు లేవని వాటిని పెంచేందుకు బ్యాంకర్లు ప్రతిపాదనలు పంపాలన్నారు. విద్యా విషయక అడ్వాన్సులు తక్కువ మొత్తంలో ఇస్తున్నారని విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు విద్యా రుణాలు అధిక సంఖ్యలో ప్రమోట్ చేయాలని బ్యాంకరులను కోరారు. పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముద్ర లోన్ ల విషయమే తెలియదని బ్యాంకర్లు చెప్తున్నారని ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ముద్ర లోన్లను నిరుపేదలందరికీ ఇవ్వాలన్నారు. నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంతో పాటు వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు రుణాలు రిషెడ్యూల్ చేస్తూ కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, పరిశ్రమల జిఎం శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష్ణ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పూజోత్సవం









అనంతపురం,తెలంగాణ ముచ్చట్లు : అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాలలోని డ్రామా హాల్ లో గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురు పూజోత్సవము - 2024, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భారతరత్న, భారత ద్వితీయ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు, తదితరులు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎంపీ, జడ్పి చైర్ పర్సన్, ఎమ్మెల్యేలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ గురు పూజోత్సవము సందర్భంగా గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గురువులకు సంబంధించి గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పరబ్రహ్మ, తస్మై శ్రీ గురవే నమః అంటూ గురువు గురించి కీర్తింపబడ్డారని, వైద్యుల కంటే గురువులు ఎక్కువనే శాస్త్రంలో కూడా రాశారన్నారు. అన్ని శాఖల్లోనూ, అడ్మినిస్ట్రేషన్, అన్ని చోట్ల గురువులు ఉంటారని, గురువు లేకపోతే ప్రపంచమే లేదన్నారు. ఉపాధ్యాయులంతా ఎంతో చిత్తశుద్ధితో పనిచేయాలని, విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన చేయాలని, వారికి గైడ్, ఫిలాసఫర్ లా ఉపాధ్యాయులు మార్గనిర్దేశకత్వం చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురు పూజోత్సవము కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, భారతరత్న, భారత ద్వితీయ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మనం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా విశేష ప్రతిభ ఉన్న, సేవ చేసిన గురువులకు, ఎంఈఓలకు సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ గురు పూజోత్సవము సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకువచ్చేలా ఉపాధ్యాయులు ఉత్తమ సేవలను అందిస్తున్నారని, వారిని సన్మానించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గురువులు పట్ల చూపిన గౌరవం ఆదర్శనీయమని అన్నారు. సమాజంలో ఎంత మార్పు వచ్చినా, సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా, అదంతా ఉపాధ్యాయులు నేర్పిన పాఠాల వల్లనే అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు లేనిదే ఈ సమాజం లేదన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ సూచించిన మార్గంలో నేటికీ మనం నడుస్తున్నామన్నారు. విద్యార్థులు గురువులను దైవంతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో నారా లోకేష్ పాల్గొన్న కార్యక్రమంలో పాఠశాల బయట ఆయన పాదరక్షలు విడిచి వెళ్లడం అలాగే ఉపాధ్యాయులు కూర్చున్న తర్వాతనే ఆయన కూర్చోవడం అందర్నీ ఎంతో ఆలోచింపజేసిందన్నారు. గురువుల స్థానాన్ని మరో మెట్టు ఎక్కించిందని అభిప్రాయపడ్డారు. గతంలో ఉన్న ప్రజా వ్యతిరేక పాలన పోవడానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంలో కీలక పాత్ర పోషించింది ఉపాధ్యాయులేనని అన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ గురు పూజోత్సవము సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయలకు పురస్కారము అదించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వారంతా ఉత్తమ విద్యాబోధన చేయాలన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ బావి పౌరులకు విద్య, విజ్ఞానాన్ని అందించే సరైన దిశా నిర్దేశం చేయడం ద్వారా జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారన్నారు. "జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు.. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు.." గురువు అని కొనియాడారు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారన్నారు. పెద్దలు "మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ" అన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని సేవలు అందించి, భారత ద్వితీయ రాష్ట్రపతిగా ఎనలేని సేవలు అందించిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ, వారి బాటలోనే ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీఈవో వరలక్ష్మి, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపిసి నాగరాజు, విద్యాశాఖ వారి సిబ్బంది, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మరియు పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.

# నిండుకుండలా నిజాంసాగర్ జలాశయం


## మూడు గేట్లు ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటి విడుదల

కామారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు : కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో భారీగా వరద అక్కడికి చేరు తోంది. దీంతో మూడు గేట్లు ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారు. ఈ మేరకు జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1,405 అడుగులు. ప్రస్తుతం 1,404 అడుగులకు చేరుకుంది. దీంతో మూడు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్కు భారీ వరద కొనసాగుతు న్నది. ఎగువ మహారాష్ట్ర, గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు ఎస్సారెస్పీకి భారీగా వరద వస్తోంది. ప్రస్తుతం 2 లక్షల 25 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండడంతో 3లక్ష 24వేల క్యూసెక్కుల ఔట్ ఎ÷-లోను 41 వరద గేట్ల ద్వారా దిగువకు వదులుతున్నారు. ఎస్సారెస్పీలో గరిష్ఠ నీటిమట్టం 1,091 అడుగులు కాగా 1,089 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం 73.458 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కాగా, భారీ వర్షాల నేపపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్లో సమాచారం ఇవ్వాలన్నారు. నవీపేట మండలంలోని మిట్టాపూర్ శివారులోని వందలాది ఎకరాల పంట నీట మునిగింది. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ముంచెత్తడంతో వరి పైర్లు పూర్తిగా మునిగి పోయాయి. మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరికి వరద పోటెత్తింది. మండలంలోని యంచ, నందిగామ, మిట్టాపూర్, కోస్లీ,బినోలా తదితర గ్రామాలకు చెందిన పంట పొలాలను శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ముంచెత్తింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# సినిమా న్యూస్




# దివి.. హార్డ్ వర్క్ లో హై గ్లామర్ ట్రీట్



అందాల దివి ఎప్పటికప్పుడు తన అందంతో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉంటుంది. ఇక ఆమె బిగ్ బాస్ షోలో పాల్గొన్న తరువాత క్రేజ్ మరింత పెరిగింది. ఈ షోలో ఆమె పోషించిన రోల్, అందంతో పాటు ఆమె అల్లరి, నిజాయితీ అభిమానులను బాగా ఆకర్షించింది. బిగ్ బాస్ టైటిల్ గెలుచుకోకపోయినా, దివి మనసులు గెలిచింది. షో ముగిసిన వెంటనే ఆమెకు అనేక అవకాశాలు వస్తున్నాయి, ఫాలోవర్స్ కూడా పెరుగుతున్నారు. మోడల్ గా కెరీర్ ప్రారంభించిన దివి, తెలుగు సినిమాల్లో పలు రోల్స్‌లో కనిపించింది. "మహర్షి" సినిమాలో ఆమె చేసిన చిన్న రోల్ ఆమెకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. ఆ తర్వాత దివి "ఏ1 ఎక్స్‌ప్రెస్" వంటి చిత్రాల్లో నటించి తన నటనతో అందర్నీ ఆకట్టుకుంది. అదేవిధంగా, మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన "గాడ్ ఫాదర్" చిత్రంలో కూడా దివి చిన్న పాత్ర పోషించింది.ఇక తాజాగా, దివి "లంబసింగి" అనే సినిమాలో ప్రధాన కథానాయికగా నటించి ప్రేక్షకులను అలరించింది. ఈ సినిమా అంతగా సక్సెస్ కాకపోయినా కానీ, దివి నటన పట్ల అందరూ ప్రశంసలు కురిపించారు. అలాగే, మరో క్రేజీ ప్రాజెక్ట్ "పుష్ప 2"లో కీలక పాత్రలో దివి కనిపించనుంది. ఈ సినిమా గ్లింప్స్ లో ఇప్పటికే ఆమె లుక్ ఆకట్టుకుంది. నందమూరి బాలకృష్ణ, బాబీ కాంబోలో తెరకెక్కుతున్న "%చీదీఖ% 109"లో కూడా దివి మంచి రోల్ దక్కించుకున్నట్లు తెలుస్తోంది. కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా, దివి తన ఫిట్‌నెస్, గ్లామర్ పట్ల కూడా ఎంతో శ్రద్ధ చూపిస్తోంది. రెగ్యులర్‌గా జిమ్‌లో వర్కౌట్ చేస్తూ తన ఫిట్‌నెస్ మెయింటైన్ చేస్తోంది. ఆమె సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తరచుగా తన వర్కౌట్ ఫోటోలను, గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తోంది. ఇటీవల బ్లాక్ మినీ డ్రెస్ లో దిగిన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడంతో అవి సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యాయి. ఈ పిక్స్ చూసిన నెటిజన్లు ఆమె ఫిజిక్ చూసి ఆశ్చర్యపోతున్నారు. వర్కౌట్స్ తో ఫిట్‌గా, గ్లామరస్‌గా ఉండే దివి, ఎప్పటికప్పుడు తన అభిమానులను తన అందంతో అలరిస్తోంది. దివి ప్రస్తుత సినిమాలతో పాటు భవిష్యత్తులో మరిన్ని కొత్త ప్రాజెక్ట్స్ చేయనున్నట్లు సమాచారం. ఇక దివి కెరీర్ ఫ్లో ఎలా ఉంటుందో చూడాలి, కానీ ప్రస్తుతం ఆమె ఫిట్‌నెస్, గ్లామర్ మేనేజ్‌మెంట్ చూసి అందరూ ఫిదా అవుతున్నారు.

# కంగనతో బీజేపీ కి అంత ర్యాపో లేదా?



ఎమర్జెన్సీ రిలీజ్ విషయంలో కంగన రనౌత్ ఒంటరి పోరాటం చేస్తోన్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ నుంచి కంగనకి ఎలాంటి మద్దతు దక్కలేదు. ఒక్క వివేక్ అగ్ని హోత్రి తప్ప ఇంకెవ్వరూ స్పందించలేదు. సాధారణంగా ఓ సినిమా రిలీజ్ విషయంలో అభ్యంతరం వ్యక్తమైతే ఆ సినిమాలో నటులైనా మద్దతుగా మాట్లాడుతారు. కానీ ఎమర్జెన్సీ విషయంలో అదెక్కడా కనిపించలేదు. కంగన తప్ప ఇంకెవ్వరూ మీడియా ముందుకు రావడం లేదు.ఈ సినిమాని తానే స్వీయా దర్శకత్వంలో నిర్మించింది. ఇంకా సినిమా చాలా పాత్రలు కీలకమైనవి ఉన్నాయి. అయినా వాళ్లెవ్వరూ ముందుకు రావడం లేదు. ఇక ఇండస్ట్రీ నుంచి కంగన అంటే గిట్టని వారంతో మంది ఉన్నారు. ఆమెపై గొంతెత్తి అరిచేవారే తప్ప! మద్దతు ప్రకటించే సీన్ లేదు. ఇది అంతా ముందే ఊహించిందే. ఆమె ఒంటెద్దీ పోకడ విధానమే ఇలాంటి సన్నివేశంలో పడేసింది అన్నది వాస్తవం. అయితే కంగన నమ్మిన వాళ్లు సైతం మద్దతుగా రాకపోవడం ఆశ్చర్యంగానే ఉంది. ఇటీవలే కంగనే బీజేపీ పార్టీ నుంచి ఎంపీగా గెలిచిన సంగతి తెలిసిందే. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ అది. ప్రభుత్వం తలుచుకుంటే ఎమర్జెన్సీ రిలీజ్ అవ్వడం అన్నది చిటిక వేసినంత పని . కానీ ప్రభుత్వ పెద్దలు గానీ, ఆ పార్టీ ఇతర నాయకులు గానీ సినిమా విషయంలో వేలు పెట్టడం లేదు. సహజంగా కాంగ్రెస్ మీద బీజేపీ ఒంటికాలుపై లేచి పడుతుంది. దేశ అభివృద్ధిలో ఆ పార్టీ పనితీరును ఎప్పటికప్పుడు ఎండగడుతుంది. కానీ ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ విషయంలో మాత్రం ఎలాంటి ఆరోపణల జోలికి వెళ్లడం లేదు. సినిమా పరంగా ఎలాంటి విమర్శలకు దిగలేదు. ఈ తీరు చూస్తుంటే? కంగనని అసలు పార్టీ వాళ్లెవ్వరూ ఖాతరు చేస్తున్నట్లే కనిపించలేదు. వాస్తవానికి సినిమా వాళ్లతో ర్యాపో మెయింటెన్ చేయడం అన్నది రాజకీయ పార్టీల్లో కేవలం బీజేపీకి మాత్రమే చెల్లింది. మోదీ-షాలు హైదరాబాద్ కి వస్తే స్టార్ హీరోలతోనే భేటీలు నిర్వహిస్తుంటారు. బాలీవుడ్ సెలబ్రిటీలతోనూ అంతే క్లోజ్ గా మూవ్ అవుతుంటారు. కానీ కంగనతో మాత్రం ఆ ర్యాపో మెయింటెన్ చేయడం లేదు.

# అల్లు అర్జున్ నెక్ట్స్ ఏంటి? ఆయనతోనేనా?



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. ప్రస్తుతం పుష్ప-2 మూవీతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. లెక్కల మాస్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్న ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పుష్ప-1 బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో మేకర్స్.. ప్రతి విషయాన్ని సీరియస్ గా తీసుకుని రూపొందిస్తున్నారు. సినీ ప్రియులకు బెస్ట్ అవుట్ పుట్ ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. డిసెంబర్ 6వ తేదీన సినిమాను వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. పుష్ప మూవీతో బన్నీ నేషనల్ వైడ్ గా ఫుల్ పాపులారిటీ సంపాదించుకున్న సంగతి తెలిసిందే. సినిమాలో తన యాక్టింగ్, మేనరిజంతో ఆకట్టుకున్న అల్లు అర్జున్.. కేంద్ర ప్రభుత్వం నుంచి జాతీయ అవార్డును కూడా అందుకున్నారు. దీంతో ఆయన అప్ కమింగ్ మూవీలపై అందరి దృష్టి నెలకొంది. కానీ బన్నీ నెక్ట్స్ మూవీ ఇప్పటివరకు ఖరారు కాలేదు. ఎలాంటి అనౌన్స్మెంట్ కూడా రాలేదు. దీంతో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ గా మారింది. అయితే పుష్ప-2 తర్వాత.. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో అల్లు అర్జున్ వర్క్ చేస్తారని కొన్ని రోజుల పాటు జోరుగా ప్రచారం సాగింది. కానీ రెమ్యునరేషన్ విషయంలో చర్చలు కొలిక్కి రాకపోవడంతో అట్లీ తప్పుకున్నారని ఆ తర్వాత టాక్ వినిపించింది. అదే స్క్రిప్ట్ తో బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ తో ఆయన సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఆ ప్రాజెక్ట్ షూటింగ్ గ్రాండ్ గా స్టార్ట్ కానున్నట్లు సమాచారం. ఇక రీసెంట్ గా జైలర్ ఫేమ్ డైరెక్టర్ నెల్సన్ బన్నీతో చర్చలు జరిపినట్లు వార్తలు వచ్చాయి. నెల్సన్ స్క్రిప్ట్ కు అల్లు అర్జున్ గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చినట్లు టాక్ వినిపించింది. కానీ ఆయన ప్రస్తుతం జైలర్-2 ప్రీ ప్రొడక్షన్ వర్క్ లో బిజీగా ఉన్నారు. వచ్చే ఏడాది షూటింగ్ స్టార్ట్ చేయనున్నారు. జైలర్ సీక్వెల్ కంప్లీట్ అయ్యాక.. ఆయన అందుబాటులోకి రానున్నారు. బన్నీని ఇటీవల పలువురు బాలీవుడ్ దర్శకులు కూడా కలిశారు. కానీ వారు చెప్పిన స్క్రిప్ట్ నచ్చకపోవడంతో పాటు ఇతర కారణాల వల్ల బన్నీ ఎవరికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదని తెలుస్తోంది. దాని బట్టి చూస్తే.. అల్లు అర్జున్ చేతిలో ఉన్నది పుష్ప-3 ఒకటే. కానీ ఆ మూవీ ఇప్పట్లో సెట్స్ పైకి వెళ్లదు. చాలా టైమ్ పడుతుంది. ముఖ్యంగా పుష్ప-2 రిజల్ట్ పై ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో డైరెక్టర్ త్రివిక్రమ్, అల్లు అర్జున్ మధ్య ఇటీవల చర్చలు జరిగినట్లు టాలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో బన్నీతో త్రివిక్రమ్ మూవీని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే స్టోరీ లైన్ చెప్పిన త్రివిక్రమ్.. త్వరలో ఫైనల్ స్క్రిప్ట్ ను నెరేట్ చేయనున్నారట. దీనిబట్టి చూస్తుంటే.. అల్లు అర్జున్ నెక్ట్స్ సినిమా త్రివ్రికమ్ డైరెక్షన్ లోనే చేయనున్నట్లు అనిపిస్తోందని అంటున్నారు. మరి దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఎప్పుడు వస్తుందో వేచి చూడాలి.

# ది రాజాసాబ్ మ్యూజిక్ రైట్స్ అన్ని కోట్లు?



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం ది రాజాసాబ్. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. 2025 ఏప్రిల్ 10న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. హార్రర్ కామెడీ జోనర్ లో ఈ సినిమా సిద్ధం అవుతోంది. రీసెంట్ గా ఈ మూవీ టీజర్ ని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. అందులో ప్రభాస్ చాలా స్టైలిష్ లుక్ లో కనిపించడం విశేషం. అలాగే చాలా రోజుల తర్వాత ప్రభాస్ ఈ సినిమాలో డాన్స్ చేయబోతున్నాడని మ్యూజిక్ డైరెక్టర్ థమన్ క్లారిటీ ఇచ్చాడు. ఇప్పటి వరకు ప్రభాస్ చేసిన సినిమాలకి భిన్నంగా ది రాజాసాబ్ ఉంటుందనే ప్రచారం నడుస్తోంది. సంజయ్ దత్ ఈ చిత్రంలో ప్రభాస్ తాత క్యారెక్టర్ లో కనిపించబోతున్నాడంట. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. రిద్ధి కుమార్ కీలక పాత్రలో కనిపించబోతోంది. భారీ బడ్జెట్ తో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఓ విధంగా చూసుకుంటే పాన్ ఇండియా ఇమేజ్ వచ్చిన తర్వాత అతి తక్కువ బజ్ ఉన్న సినిమాగా ది రాజాసాబ్ ఉంది. అయితే టీజర్ తర్వాత మూవీ పైన ఎక్స్ పెక్టేషన్స్ పెరిగాయని ట్రేడ్ పండితులు అంటున్నారు. ఈ సినిమా గురించి ఇప్పుడో ఇంటరెస్టింగ్ ప్రచారం తెరపైకి వచ్చింది. ది రాజాసాబ్ మూవీ మ్యూజిక్ రైట్స్ ని భారీ ధరకి ఐకాన్ మ్యూజిక్ సౌత్ ఆడియో కంపెనీ కొనుగోలు చేసిందనే మాట వినిపిస్తోంది. ది రాజాసాబ్ మూవీ ఆడియో రైట్స్ ని 15 కోట్లకి ఐకాన్ మ్యూజిక్ సౌత్ కంపెనీ సొంతం చేసుకుందంట. ఆడియో కంపెనీలలో టి-సిరీస్ ప్రస్తుతం లీడింగ్ లో ఉంది. అన్ని భాషలకి సంబంధించిన ఆడియో రైట్స్ ని టి-సిరీస్ బెస్ట్ ధరలు ఆఫర్ చేస్తూ కొనుగోలు చేస్తోంది. టి-సిరీస్ కి పోటీగా కొన్ని కంపెనీలు వచ్చాయి. ఈ మధ్య సౌత్ లో ఐకాన్ మ్యూజిక్ సౌత్ పేరు బాగా వినిపిస్తోంది.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151."PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,"CELL:9493669669,
MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in